:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (29.09.2020)

**01.** పల్లవి : నిగమ నిగమాంతవర్ణిత మనోహరరూప !
నగరాజ ధరుడ శ్రీ నారాయణా !! !! నిగమ !!

**02.** చరణం : దీపించు వైరాగ్య దివ్య సౌఖ్యంబియ్య !
నోపక కదా నన్ను నొడబరపుచు !
పైపైనే సంసార బంధముల కట్టేవు !
నా పలుకు చెల్లునా నారాయణా !! !! నిగమ !!

**03.** చరణం : చీకాకుపడిన నా చిత్త శాంతముసేయ !
లేకకా నీవు బహు లీలనన్ను !
కాకుసేసెదవు బహు కర్మముల బడువారు !
నాకొలది వారలా నారాయణా !! !! నిగమ !!

**04.** చరణం : వివిధ నిర్బంధముల వెడల ద్రోయకనన్ను !
భవసాగరముల దడ బడ జేతురా !
దివిజేంద్రవంద్య శ్రీ తిరువేంకటాద్రీశ !
నవనీతచోర శ్రీ నారాయణా !! !! నిగమ !!

- - -